# సంగ్రహణాత్మక మదింపు - 2016 - 2017
## ప్రథమ భాష - తెలుగు పేపర్ : 2
## మూల్యంకనా సూత్రాలు

**తరగతి : 9**

సాధారణ సూచనలు

1) అసిస్టెంట్ ఎగ్జామినర్స్, తప్పులను అండర్‌లైన్ చేసి చూపవలెను.
2) కరెక్ట్ ఆన్సర్‌ను (3) తోను, కానిచో (7)తోను చూపవలెను.
3) తప్పునకు 1/8 చొ॥న ఒక్కొక్క ఆన్సర్‌కు 1/2 మార్కు కంటే ఎక్కువ తగ్గించరాదు.
4) ఒకే విధమైన తప్పులను ఒక తప్పుగానే లెక్కలోకి తీసుకొనవలెను.
5) అసంగతము, అప్రస్తుతము, అధికము (Extra) అయిన ఆన్సర్ దగ్గర ఆయా పదములను వ్రాయవలెను.
6) అధికముగా (Extra) వ్రాసిన ఆన్సర్స్‌ను కూడా పరిశీలించి, మార్కులను వేసి, ఎక్కువగా మార్కులను పొందిన వానిని కౌంటింగ్ లోనికి తీసుకొని, మిగిలిన వాటికి "అధికము" (Extra) అని వ్రాయవలెను.
7) కరెక్ట్ కాని ఆన్సర్స్‌ను కొట్టివేసి మార్జిన్‌లో '0' (సున్న) లేదా (Zero) అని వ్రాయవలెను.
8) 1/4, 3/4 వంటి మార్కుల నీయరాదు.
9) 1/4, 3/4 వంటి మార్కుల నీయరాదు.
10) పాయింట్స్‌ను బట్టి తగురీతిగా మార్కుల నీయవలెను.
11) పేజీవారీ, ప్రశ్నవారీ మార్కులను ఫస్ట్ పేజీపై వ్రాసి, సమానతను పరిశీలించి, రౌండ్ ఫిగర్ చేసి అక్షరములలో (In words) వ్రాయవలెను.

---

**పార్ట్-ఎ**

**I. అవగాహన - ప్రతిస్పందన (12 మార్కులు)**

1) ఈ క్రింది వాక్యాలను, సంఘటనల ఆధారంగా వరుస క్రమంలో అమర్చి వ్రాయండి. 4×1=4

అ) సావిత్రీబాయికి వాళ్ళ నాన్న పెళ్ళి ప్రయత్నాలు చేశాడు.

ఆ) "రేపట్నుంచి నువ్వు బడికొచ్చి పిల్లలకు చదువు చెప్పాలి" అన్నాడు సేఠ్ జీ.

ఇ) సేఠ్‌జీని చంపడానికి వచ్చిన ఆ ఇద్దరు మనుషులు గొడ్డళ్ళు కింద పారవేశారు.

ఈ) సావిత్రీబాయి ఎక్కిన సీమచింత చెట్టు కొమ్మ విరిగింది.

**క్రింద పద్యం చదివి, ప్రశ్నలకు సమాధానం వ్రాయుట. 4×1=4**

2) మంచివాడితో మైత్రి మలయమారుతంలా ఉంటుంది.

3) ఈ పద్యం 'తెలుగుబాల' శతకంలోనిది.

4) ఈ పద్యానికి తగిన శీర్షికను విద్యార్థి రాసినట్లయితే మార్కు ఇవ్వవచ్చును.

5) చెడ్డ వానితో చెలిమిచేస్తే ఏమి జరుగుతుంది? ఇటువంటి అర్థవంతమైన ప్రశ్న తయారు చేస్తే మార్కు ఇవ్వవలెను.

క్రింది పేరా చదవండి క్రింది ప్రశ్నలకు జవాబు రాయండి. 4×1/2=2

6) సమాజంలోని శ్రమశక్తిని గుర్తించి కాపాడుకోవడం మన కర్తవ్యం.

7) సమాజ అభివృద్ధి కోసం విశ్రాంతి లేకుండా కష్టపడిన వారిపట్ల మనం కృతజ్ఞత వహించాలి.

8) సైనికుడు దేశాన్ని కాపలా కాస్తాడు.

9) పేరా ఆధారంగా తయారు చేసిన ఏ అర్థవంతమైన ప్రశ్నకైనా మార్కు ఇవ్వవలెను.

ఈ క్రింది కరప్రతం చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4×1/2=2

10) ఒక పనిలో విఫలం కావడం నేరం కాదని, చిన్న లక్ష్యం పెట్టుకోవడం కూడా నేరమని కార్లయిల్ అనే ఆంగ్లకవి చెప్పాడు.

11) ఆటలు మానసికంగా, శారీరకంగా ఉత్సాహాన్ని ఆరోగ్యాన్ని ఇస్తాయి.

12) శ్రమ మనకు ఆయుధమైనప్పుడు విజయం మనకు బానిస అవుతుంది.

(విద్యార్థులు ఆలోచించి రాసే తగిన సమాధానానికి మార్కులు ఇవ్వవచ్చును)

13) కరపత్రం ఆధారంగా తయారు చేసిన అర్థవంతమైన ఏ ప్రశ్నకైనా మార్కు ఇవ్వవచ్చును.

## II. స్వీయరచన : (18 మార్కులు)

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. 2×2=4**

14) బూర్గుల రామకృష్ణారావు గారు బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆయన తనలోని లోపాలను కూడా బయటకు చెప్పుకోగలిగిన మనిషి. ఆకారంలో వారు పొట్టిగా కనిపించినా ప్రతిభావంతమైన వారి మూర్తిమత్వంతో, శక్తి సామర్థ్యాలతో మహోన్నత కీర్తి శిఖరాలను అధిరోహించారు. న్యాయవాదిగా, ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా సమర్థవంతముగా పనిజేసి అందరి మన్ననలందుకున్న పూర్ణ పురుషులు.

15) వివేకానందుడు 6వ ఏట విద్యాభ్యాసం మొదలు పెట్టాడు. పాఠశాలకు వెళ్ళకుండా ఇంటివద్దనే ఉపాధ్యాయుల చేత పాఠాలు చెప్పించుకునేవాడు. తరువాత 7 సం॥లో పాఠశాలకు వెళ్ళినప్పుడు. విద్యార్థులలో బాగా కలిసిపోయాడు. తెలివితేటలు, చురుకుదనంతో తోటి విద్యార్థులకు నాయకుడయినాడు. ఆటలు బాగా ఆడేవాడు. పరుగులు తీయడం, కుస్తీ పట్టడం, ఇలా అన్ని ఆటలు ఆడటమే కాక కొత్తకొత్త ఆటలు కూడా కనిపెట్టేవాడు. బాగా చదివి పాఠాలు అప్పజెప్పేవాడు. అల్లరి కూడా చేసేవాడు.

సూచన : ప్రతి పాయింటుకు 1/2 మార్కు ఇవ్వబడును. 8 అక్షర దోషాలకు 1/2 మార్కు తీయబడును. జవాబులు తగిన విధంగా సొంత మాటలలోనే ఉండాలి.

ఈ క్రింది ఉపవాచక ప్రశ్నలకు 10 లేదా 12 వాక్యాలలో సమాధానం వ్రాయుట.

16) గిడుగు రామమూర్తి పంతులు గారి జీవిత విశేషాలు :

గిడుగు రామమూర్తి పంతులు గారు తూర్పుగోదావరి జిల్లాలో గిడుగు వీర్రాజు, వెంకమాంబ పుణ్య దంపతులకు 29-8-1863న జన్మించారు. పాఠశాల విద్యతో పాటు భారతం, భాగవతంలోని పద్యాలు, రామాయణంలోని శ్లోకాలు నేర్చుకున్నారు. ఉపాధ్యాయునిగా ఉద్యోగం చేస్తున్న వీరికి అన్నపూర్ణ గారితో వివాహం జరిగింది. గిడుగు వారికి గురజాడ వారు ఆప్తమిత్రులు. వీరు తమ మిత్రులతో కలిసి వ్యావహారిక భాషోద్యమం చేపట్టారు. ఆనాడు గ్రాంథిక భాషావాదులకు, వ్యవహారిక భాషావాదులకు బాగా పోటీ ఉండేది. వీరు 'తెలుగు పత్రిక'ను నిర్వహించి వ్యావహారిక భాషోద్యమానికి వన్నె తెచ్చారు. ఈయన తన ఉపన్యాసాలలో వ్యవహారిక భాష ఆవశ్యకతను వివరంగా తెలియజెప్పేవారు. 1911లో రామమూర్తి పంతులుగారు ప్రారంభించిన వ్యావహారిక భాషోద్యమం 1973 నాటికి విజయవంత మయ్యింది.

రామమూర్తి గారు పర్లాకిమిడిలో ఉన్నప్పుడు అక్కడి సవరల జీవన విధానాన్ని పరిశీలించి వారికోసం ప్రత్యేక బడులు పెట్టాలని నిశ్చయించుకున్నారు. కొండకోనల్లో తిరిగి వారి భాష నేర్చుకొని సవరభాషపై కృషి చేసి తెలుగు - సవర నిఘంటువు తయారు చేశారు.

(లేదా)

నోరి దత్తాత్రేయుడు వైద్యరంగంలో చేసిన కృషి.

నోరిదత్తాత్రేయుడు కృష్ణాజిల్లా మంటాడ గ్రామంలో సత్యనారాయణ, కనకదుర్గ దంపతులకు 1947 అక్టోబర్ 21న జన్మించారు. సరైన వైద్య సదుపాయం లేక, వైద్యం బాగా ఖరీదైనది కాబట్టి డబ్బులు లేక ఎంతోమంది పేదలు ప్రాణాలు కోల్పోతున్నారనే విషయాన్ని తల్లి మాటల ద్వారా గ్రహించిన దత్తాత్రేయుడు కష్టపడి వైద్యుడు కావాలని అనుకున్నాడు. అప్పటినుండి శ్రమించి బాగా చదివి 1972లో యం.బి.బి.యస్. పూర్తి చేసి గాంధీ ఆసుపత్రిలో వైద్యునిగా చేరారు. క్యాన్సర్ వ్యాధి సోకి చాలామంది చనిపోతుండడం ఆయనను కలచివేసింది. క్యాన్సర్‌పై పరిశోధనలకు కంకణం కట్టుకున్నారు. 1977లో క్యాన్సర్ వ్యాధిపై పరిశోధనలకు అమెరికా వెళ్ళారు. తమ పరిశోధనల్లో ఎన్న వైఫల్యాలను ఎదుర్కొన్నాడు. నిరాశ చెందక 'బ్రాకిథెరపి' అనే వైద్య ప్రక్రియలో విశేషమైన కృషి చేసి, అత్యంత నైపుణ్యం కలిగిన వైద్యుడిగా అనేక వేల మందికి క్యాన్సర్ వ్యాధి రోగులకు చికిత్స చేసి జబ్బు నయం చేశారు. క్యాన్సర్ హాస్పిటల్ నిర్మించి రోగులకు సేవలందించారు. డా॥ నోరి వైద్యునిగా చేస్తున్న విశేషమైన సేవలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక పురస్కారాలు అందుకున్నారు. తాను పుట్టినగడ్డపై అందరు

ఆరోగ్యంగా ఉండాలని కృషి చేస్తున్న వీరికి తోడ్పాటుగా వీరి సతీమణి సుభద్ర కూడా వైద్యురాలిగా ప్రజలకు సేవలందించడం విశేషం.

(సూచన : ప్రతి పాయింటుకు 1/2 మార్కు ఇవ్వబడును. 8 అక్షర దోషాలకు 1/2 మార్కు తీయబడును. జవాబులు సొంత మాటల్లోనే ఉండాలి.

**సృజనాత్మక ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుట.** **2×5=10**

17) కాలుష్యం బారిన పడిన పక్షులు జంతువులను కాపాడుకోవలఃసిన ఆశ్యకతను తెలియజేసే కరప్రతం.

| | | |
|---|---|---|
| 1 శీర్షిక | - | 1 మార్కు |
| 2 బలమైన ప్రారంభం | - | 1 మార్కు |
| 3 ఆకర్షణీయమైన పదజాలం | - | 1 మార్కు |
| 4 మనసు హత్తుకొనేలా విషయ వివరణ | - | 1 మార్కు |
| 5 ముగింపు | - | 1 మార్కు |

(లేదా)

| | | |
|---|---|---|
| 1 ప్రదేశం, తేది | - | 1/2 మార్కు |
| 2 సంబోధనకు | - | 1/2 మార్కు |
| 3 విషయమునకు | - | 3 మార్కులు |
| 4 దిగువ సంబంధ వాచకమునకు | - | 1/2 మార్కు |
| 5 విలాసమునకు | - | 1/2 మార్కు |

18) 'స్వచ్ఛభారత్' కార్యక్రమ ప్రాముఖ్యతను గూర్చి వ్యాసం.

| | | |
|---|---|---|
| 1 ఉపక్రమమునకు | - | 1 మార్కు |
| 2 విషయ విశ్లేషణకు | - | 3 మార్కులు |
| 3 ముగింపునకు | - | 1 మార్కు |

(లేదా)

ఆవు - పులి కథ ఆధారముగా వీటిమధ్య సంభాషణ

| | | |
|---|---|---|
| 1 సమయోజిత సంభాషణకు | - | 2 మార్కులు |
| 2 విషయ విశ్లేషణకు | - | 2 మార్కులు |
| 3 ముగింపునకు | - | 1 మార్కు |

పలకరింపు, మాటలలో నైపుణ్యత, విషయ పరస్పర సంబంధం, ముగింపు.

## పార్టు - బి

19) బి - పెక్కు విషయాల గురించి చర్చించారు

20) సి - అనుచితం అనేమాట నిస్సందేహం

21) ఎ - శ్రీనివాసన్ చేత కలాం ఆప్యాయంగా కౌగిలించుకోబడ్డాడు

22) డి - పగవాడు స్నేహాన్ని చెడగొడతాడు

23) బి - ఏమిటి విశేషమని నందగోపుడు అడిగాడు

24) సి - "తోటి మానవులను సస్పృశ్యులుగా భావించడంతప్పు" అని సరోజినీనాయుడు అన్నది

25) ఎ - ఏదో ఓ కొత్త విషయం చెప్పకూడదు

26) సి - అశుభ్రంగా ఉన్న వీధులను, మనుషులను చూడండి

27) డి - ఆమె రాత్రి వేళ గేటు దూకింది. ఆమె రాత్రివేళ గస్తీ కాసింది

28) ఎ - వర్తమానకాల అనుమాపక క్రియ

29) బి - వర్షాలు కురిస్తే పంటలు పండుతాయి

30) సి - సందేహార్థకం

31) ఎ - చేతిరాత గుండ్రంగా రాయండి

32) బి - ఆడుకోండి

33) ఎవరో చెప్పినవి యథాతథంగా చెప్పేమాటలు

34) ఉన్నది ఉన్నట్లుగా చూపించు

35) మానసిక బాధ వలన శక్తిహీనుడవ్వడం.

36) అర్థవంతమైన వాక్య ప్రయోగం చేసినందుకు మార్కు ఇవ్వవచ్చును.

37) అర్థవంతమైన వాక్య ప్రయోగం చేసినందుకు మార్కు ఇవ్వవచ్చును.

38) అర్థవంతమైన వాక్య ప్రయోగం చేసినందుకు మార్కు ఇవ్వవచ్చును.